అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
- ప్రజాపాలన గ్రామ సభల సందర్శన

సుల్తానాబాద్‌రూరల్: కాట్నపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు, డిశంబర్ 29: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న 6 గ్యారంటీ హామీ పథకాలను అర్హులైన వారందరికీ అందిస్తామని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు పేర్కొన్నారు. శుక్రవారం సుల్తాన్‌పూర్‌లో జరిగిన ప్రజాపాలన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సూచనల మేరకు ప్రజలు ఇస్తున్న అర్జీలకు రేషన్ కార్డు, ఆధార్ కార్డుల జిరాక్స్ ప్రతులను (2) మాత్రమే జతచేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వరరావు, అదనపు కలెక్టర్ ఆరుణశ్రీ, జడ్పీటీసీ రేణుక, ఎంపీపీ స్రవంతి, స్పెషల్ ఆఫీసర్ తిరుపతిరావు, ఉపసర్పంచ్ హరీశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొండ తిరుపతిగౌడ్, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్, డిసెంబర్29: మండలంలోని కాట్నపల్లి, గర్రెపల్లి, నారాయణరావుపల్లి, కందునూరిపల్లి గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. కాట్నపల్లి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హాజరై దరఖాస్తులను స్వీకరించారు. గర్రెపల్లిలో అదనపు కలెక్టర్ శ్రామ్‌ప్రసాద్‌లాల్ దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సంవర్ధక శాఖ అధికారి రవీందర్‌రెడ్డి, ఎంపీపీ బాలాజీరావు, జడ్పీటీసీ స్వరూప, ఎంపీడీవో శశికళ, విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సర్పంచులు మోహన్‌రెడ్డి, సుజాత-రమేశ్‌గౌడ్, స్వరూప, స్వరూప-తిరుపతి, నాయకులు ప్రకాశ్‌రావు, సతీశ్‌రావు, ఆనందరావు, శేఖర్, మనోజ్‌గౌడ్, సాయిరి మహేందర్, ఎంపీటీసీలు అనిత-అంజయ్య, అనూష, రమేశ్ ఉన్నారు.

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 29: అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ప్రజాపాలన పేరుతో ప్రభుత్వం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. శుక్రవారం 10,11వ వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించి రసీదులు అందజేశారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, కౌన్సిలర్లు మాధవి, చంద్రశేఖర్, మల్లయ్య, అమ్రేశ్, సుభాష్‌రావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరందిస్తాం

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్29: కాల్వశ్రీరాంపూర్, ఓదెల చివరి ఆయకట్టుకు సాగునీరందించి పంటలను కాపాడుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు భరోసా కల్పించారు. కూనారంలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభకు కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. లబ్దిదారుల నుంచి ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు తీసుకున్నారు.

అర్హులందరికీ గ్యారెంటీ పథకాలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇప్పలపల్లె, లక్ష్మీపురం, జాఫర్‌ఖాన్ పేట, కిష్టంపేట, మడిపల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు జరిగాయి. కూనారంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాపాలన గ్రామ సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6వ తేదీ వరకు తమ దరఖాస్తులను ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచ్ డొనికెన విజయమొగిలి, ఎంపీటీసీ కొల్లూరి రమారాజమల్లు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, డీఏవో ఆదిరెడ్డి, తహసీల్దార్ జాహెద్‌పాషా, ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీ వో గోవర్ధన్, ఉప సర్పంచ్ తిరుపతి, ఏవో నాగార్జున, ఏపీవో మంజుల పాల్గొన్నారు.

2 లోగా ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ

పెద్దపల్లి: మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి, డిసెంబర్29: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు జనవరి 2లోపు వ్యయ వివరాలు సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకుడు ఆశిష్ యాదవ్, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్, శ్రీవాత్సవ్‌తో కలిసి రాజకీయ పార్టీల, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధులతో ఎన్నికల వ్యయ వివరాల రీకన్సిలేషన్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తమ ఖర్చు వివరాలకు సంబంధించి షెడ్యూల్ 1 నుంచి 11 వరకు, ప్యారా 1 నుంచి 4 వరకు వివరాలు సమర్పించాలన్నారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి అధికారి శ్రీమాల, ఎన్నికల సహాయ వ్యయ పరిశీలకులు అశోక్‌కుమార్, శ్రీనివాస్, రవిబాబు పాల్గొన్నారు.

రామగుండం కమిషనరేట్ వార్షిక నివేదిక

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 29: రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో- 2023 క్యాలెండర్‌లో చేపట్టిన వార్షిక నివేదికను రామగుండం పోలీసు కమిషనరేట్ రెమో రాజేశ్వరి శుక్రవారం వెల్లండించారు. అసాంఘిక కార్యాకలపాలకు పాల్పడిన 57 మందిపై కేసు నమోదుతో 25 మందిపై రౌడీ షీట్స్, 32మందిపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేశారు. రోడ్డు ప్రమాదంలో 661 కేసులు నమోదు కాగా 212 మంది మరణించినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా లేబర్‌గా పనిచేస్తున్న బాలలు, అనాథలు, బిక్షాటన చేస్తున్న 93మంది పిల్లలను గుర్తించారు. ఎన్‌డీపీఎస్‌లో 74కేసులు నమోదు చేయగా 73 మందిపై నుంచి 483.338 కిలోల డ్రై గంజాయి స్వాధీనం చేసుకున్నారు. 601 మిస్సింగ్ కేసుల్లో వారిని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. నకిలీ విత్తనాల కేసులో 13మందిపై కేసునమోదు 1,333 కిలోల విత్తనాలను స్వాధీనం. లోక్ అదాలత్ ద్వారా 1,916 కేసుల పరిష్కరించారు. 16,666 ఈ పెట్టి కేసులు నమోదు చేశారు. అన్నిపోలీస్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు 74 నమోదు కాగా 25 కేసుల్లో బాధితులకు రూ. 15లక్షల 45వేల పరిహారం అందజేశారు. షీటీమ్‌లతో 2,431 హాట్ స్పాట్‌లను గుర్తించి 618 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సైబర్‌క్రైమ్‌లో 337 కేసుల్లో పోగొట్టుకున్న డబ్బు రూ. 4 కోట్ల 30లక్షల 89వేల 543గా గుర్తించి రూ. 21లక్షల 97వేల 337 మొత్తాన్ని ఫ్రీజ్ చేశారు. పోలీసు శాఖ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను సీపీ వివరించారు.

పాఠశాలలో వైద్య పరీక్షలు

మంథని, డిసెంబర్ 29: మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో విద్యార్థులకు ఆర్బీఎస్‌కే ఆధ్వర్యంలో వైద్యుడు విజయ్‌కుమార్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సుందిల్ల సురేశ్, ఆర్బీఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కృషి

యైటింక్లయిన్‌కాలనీ డిసెంబర్ 29 : సింగరేణి బొగ్గు గని కార్మికులు తమపై ఎంతో నమ్మకంతో ఓటేసి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘంగా గెలిపించిన కార్మికుల హక్కుల సాధనకు కృషి చేస్తామని ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు ప్రకాశ్ పేర్కొన్నారు. సింగరేణి గుర్తింపు, ఆర్జీ-2 ఏరియా ప్రాతినిధ్య సంఘంగా గెలిపించడంతో డివిజన్ కార్మికులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షుడు రాజారత్నం, అన్నారావు, సాంబశివరావు, శ్యాంసన్, తిరుపతి, వెంకటేశ్వర్లు, మామిడి మహేందర్, సంపత్, రవి, సత్యనారాయణ, పుల్లయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

31న ఉచిత వైద్య శిబిరం

ఓదెల, డిసెంబర్ 29: మండల కేంద్రంలో ఈ నెల 31న సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు భీష్మాచారి తెలిపారు. స్థానిక రామాలయంలో పిల్లల ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ ప్రవీణ్ సహకారంతో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఈ సదావకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

బ్యాగుల పంపిణీ

మంథని/మంథని రూరల్, డిసెంబర్ 29: ఆమెరికాకు చెందిన గుడ్ గ్లోబల్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మల్లేపల్లి శివారులోని ప్రభు త్వ డిగ్రీ కళాశాల, సూరయ్యపల్లిలోని మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం బ్యాగులను పంపిణీ చేశారు. ప్రిన్సిపాళ్లు ఉష, తాహేర్ హుస్సేన్, రాధ, యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెల మారుతి పాల్గొన్నారు.

కొవిడ్ జాగ్రత్తలు పాటించాలి

గోదావరిఖని, డిసెంబర్ 29: సింగరేణి కార్మికులు కొవిడ్ నివారణ జాగ్రత్తలు పాటించాలని సింగరేణి ఏరియా హాస్పిటల్ డాక్టర్ సుమన్ తెలిపారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు జీడీకే-2,2ఏ, 5వ గనిలో ఆరోగ్య సంరక్షణ, జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు అనిల్, శ్రీనివాస్, ఫిరోజ్‌ఖాన్, కార్మికులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం..

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 29 : రాజీ మార్గమే రాజమార్గమని పెద్దపల్లి జిల్లా జడ్జి హేమంత్‌కుమార్ అన్నారు. శనివారం దేశవ్యాప్తంగా నిర్వహించే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. లోక్‌అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకున్న కక్షిదారులు పై కోర్టుకు అప్పీలుకు వెళ్లే ఇబ్బందులు తొలగిపోతాయన్నారు.

రైల్వే స్టేషన్ సందర్శన

జ్యోతినగర్, డిసెంబర్ 29: రామగుండం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) భరత్‌కుమార్ జైన్ సందర్శించారు. అమృత్ భారత్ మహోత్సవ్‌లో భాగంగా రామగుండం రైల్వేస్టేషన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులు, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్‌లోని రైల్వే సైడింగ్‌లను పరిశీలించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రైల్వే అధికారులకు సూచించారు.

సింగరేణి అధికారికి సన్మానం

రామగిరి, డిసెంబర్ 29: సింగరేణి ఆవిర్భావ దినోత్సవం రోజున ఆర్జీ-3 ఏరియా నుంచి ఉత్తమ సింగరేణి అధికారిగా అవార్డు అందుకున్న ఎస్ఎస్‌వో లక్ష్మీనారాయణను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య, పోచయ్య, శ్రావణ్ కుమార్, బాబురావు, అశోక్ కుమార్, సంపత్ పాల్గొన్నారు.

ఆయన కళ్లు సజీవం

కోల్‌సిటీ, డిసెంబర్ 29: తాను మరణించినా మరో ఇద్దరికి చూపు ప్రసాదించాడు గోదావరిఖని చంద్రబాబు కాలనీకి చెందిన రాగుల రాజు (39). లారీ క్లీనర్‌గా పని చేస్తున్న రాజు అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. గోదావరిఖని జీజీహెచ్ దవాఖానలోని ఎల్‌వీ ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నిషియన్ బాబు ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు శుక్రవారం రాజు నేత్రాలను దానం చేశారు. నేత్రదాత కుటుంబసభ్యులను సదాశయ ఫౌండేషన్ బాధ్యులు అభినందించారు.

తండ్రి ఫోన్ మాట్లాడుతూ.. కుప్పకూలిన కూతురు

దశదిన కర్మకు వచ్చి వివాహిత మృతి

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 29 : తండ్రి నుంచి ఫోన్ వచ్చిందన్న సంబురం అంతలోనే ఆవిరైంది. సంతోషంగా ఫోన్ మాట్లాడుతూనే ఆ కూతురు కుప్పకూలింది. బంధువు దశదిన కర్మకు వచ్చి అనుకోని రీతిలో మృతి చెందడం విషాదం నింపింది. బంధువుల వివరాల ప్రకారం.. ఓదెల మండలం గోపరపల్లికి చెందిన జంగ లత(35) శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాలలో వరుసకు చిన్నమ్మ అయిన భూలోకమ్మ దశదిన కర్మకు హాజరైంది. ఇంట్లో ఉన్న సమయంలో తన తండ్రి నరహరి మోహన్‌రెడ్డి నుంచి ఫోన్ వచ్చింది. లిఫ్ట్ చేసి పక్కకు వెళ్లి సంతోషంగా మాట్లాడుతున్నది. ఏమైందో ఏమో గానీ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. గమనించిన బంధువులు లతను కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలిసిన ఆ తండ్రి మోహన్‌రెడ్డి గుండెలవిసేలా రోదించాడు. 'అయో బిడ్డా.. ఎంత పనాయె' అంటూ కన్నీరుమున్నీరుగా రోదించాడు. చివరగా నాతో మాట్లాడుతూనే కన్నుమూశావా అంటూ విలపించాడు. ఇది చూసిన బంధువులంతా కంటతడి పెట్టారు. లతకు భర్త రాజిరెడ్డి, కొడుకు, కూతురు ఉన్నారు.

పెద్దపల్లి మున్సిపల్ సర్వ సభ్య సమావేశం



పెద్దపల్లి: మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో చైర్ పర్సన్ మమతారెడ్డి, వైస్ చైర్ పర్సన్ నాజ్మీన్ సుల్తానామొబిన్, కమిషనర్ వెంకటేశ్

పెద్దపల్లి, డిసెంబర్29: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బల్దియా చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అధ్యక్షతన శుక్రవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో 33 సాధారణ అంశాలు, 2 అడిషనల్ అంశాలను ప్రవేశపెట్టగా, 35 అంశాలను చర్చించి కౌన్సిల్ ఏకగ్రీవంగా అమోదించిందని చైర్ పర్సన్ వెల్లడించారు. సమావేశంలో వైస్ చైర్ పర్సన్ నాజ్మీన్ సుల్తానామొబిన్, కౌన్సిలర్లు, కో - ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవం

కోల్‌సిటీ, డిసెంబర్ 29: 25 యేళ్లుగా కళా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ నిర్వహణలో దేవ కళా బృందం ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు అకాడమీ వ్యవస్థాపకులు తుమ్మల విజయ్, గ్రాండ్ మాస్టర్ పులిపాక దేవ, నిర్వాహకులు ప్రశాంత్, సునీల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్య, వైద్యం, సామాజిక సేవ, కళా, సాహిత్య తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని అవార్డులతో ఘనంగా సత్కరించినట్లు పేర్కొన్నారు. విశిష్ట సేవలందించిన వారు తమ సేవలకు సంబంధించి పేపర్ క్లిప్స్, ఫొటోలు, బయోడేటాతో జనవరి 5లోగా సెల్ నంబర్లు 9177709591, 9866426371లో సంప్రదించాలని కోరారు.

సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలిస్తాం

గోదావరిఖని, డిసెంబర్ 29: సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలిస్తామని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. వెయ్యి ఓట్లతో ప్రాతినిధ్య సంఘంగా ఓడిపోవడానికి గల కారణాలు సమీక్ష చేసుకొని రాబోయే రోజుల్లో సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన ధ్యేయంగా మొక్కవోని దీక్షతో పని చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు నరసింహారెడ్డి, ధర్మపురి, సదానందం, వికాస్‌కుమార్, రవీందర్ రడ్డి, రాజేందర్, కృష్ణ మల్లికార్జున్, సాగర్, మహేశ్‌బాబు, బేబి శ్రీను, రామారావు, దేవేంద్రచారి, మహేశ్, సంపత్, శ్రీకాంత్, సోమేశ్, రమేశ్, రాజయ్య ఉన్నారు.

ఎస్సారెస్పీ కాల్వల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్29: ఇద్దాపూర్ చివరి ఆయకట్టుకు సాగునీరందించేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేక దృష్టి సారించినట్లు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ పేర్కొన్నారు. ఎస్సారెస్పీ డీ83 పరిధిలోని ఆర్ఎస్‌డీ-4 కాల్వను అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కాల్వ మరమ్మతులు చేయిస్తే చివరి ఆయకట్టుకు సాగు నీరందుతుందని రైతులు ఎమ్మెల్యేను కోరగా కాల్వలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఎమెల్యే ఆదేశాల మేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు కాల్వ తూములు పరిశీలించారు. ఇక్కడ ఎస్సారెస్పీ అధికారులు సంపత్, సురేందర్, గణేశ్, నాయకులు , రైతులు ఉన్నారు.

ఉదయ సాహితీ ప్రధాన కార్యదర్శిగా సంజీవ్

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 29: ఉదయ సాహితీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దకల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు రేగుల సంజీవ్ ఎన్నికయ్యాడు. 2024-2026 సంవత్సరానికిగాను శుక్రవారం కరీంనగర్‌లో కార్యవర్గ ఎన్నికలు జరిపారు. గౌరవాధ్యక్షుడిగా డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, అధ్యక్షుడిగా ఎర్రం రాజారెడ్డి, ఉపాధ్యక్షులుగా నగునూరి రాజన్న, నూగూరి నాగవేణి, ఝాన్సీరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మేజర్ రేళ్ల సంజీవ్‌తోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు

కోల్‌సిటీ, డిసెంబర్ 29: గోదావరిఖనికి చెందిన బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు ప్రదీప్‌కుమార్ తన జన్మదినం సందర్భంగా గాంధీనగర్‌లోని ఎండీహెచ్ డబ్ల్యుఎస్ బాలల సంరక్షణ కేంద్రంలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పిల్లలకు అన్నదానం చేశారు. ఆశ్రమ నిర్వాహకుడు రాజయ్య, సామాజిక విశ్లేషకులు దేవి లక్ష్మీనర్సయ్య, ఎల్కలపల్లి మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, కిరణ్‌కుమార్, ఉపాధ్యాయురాలు శాంతి లత, రవీందర్, సృజన, అరవింద్, రాజ్‌కుమార్, హృతిక్, ప్రదీప్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రెండో రోజు 34,473 దరఖాస్తులు



ధర్మారం: కటికెనపల్లి గ్రామ సభలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఇంటర్ విద్య జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి, డిసెంబర్ 29 : ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ ఉత్సాహంగా సాగుతున్నది. ఆరు గ్యారెంటీలకు సంబంధించి పెద్ద సంఖ్యలో అర్జీలు వస్తున్నాయి. రెండో రోజు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 34,473 దరఖాస్తులు స్వీకరించారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్, రామగుండం మున్సిపాలిటీల్లోని 36 వార్డుల్లో 13,055 దరఖాస్తులు, 13 మండలాల్లోని 90 గ్రామ సభలు ద్వారా 21,418 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, చాలాచోట్ల ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. కౌంటర్లు ఒకటి రెండే ఉండడం, ఒక్కసారిగా అర్జీలు ఇచ్చేందుకు పెద్ద సంఖ్యలో రావడంతో అక్కడక్కడ ఇబ్బంది పడ్డారు. ఇదే సమయంలో కొన్ని చోట్ల దరఖాస్తు ఫారాలు అందక జిరాక్స్ సెంటర్లకు పరుగులు తీశారు. డబ్బులు వెచ్చించి, పత్రాలు తెచ్చుకున్నారు. ధర్మారం మండలం దొంగతుర్తిలో ప్రజాపాలన దరఖాస్తులను విక్రయించారని ఎంపీటీసీ దాడి సదయ్య ఆరోపించారు. ఒక్కో దరఖాస్తును రూ.20 నుంచి 30 తీసుకుని అమ్మారని మండిపడ్డారు. ఈ విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

సుల్తానాబాద్, డిసెంబర్ 29 : ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్‌గౌడ్ కోరారు. శుక్రవారం సుల్తానాబాద్‌లోని మున్సిపల్ పరిధిలోని 4వ, 15వ వార్డుల్లో దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. రెండు వార్డుల్లో కలిపి 568 దరఖాస్తులను స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. ప్రత్యేకాధికారి భాస్కర్‌నాయక్ మాట్లాడుతూ శనివారం 5వ వార్డు సంబంధించి శ్రీవాణి జూనియర్ కళాశాల, 6వ వార్డుకు సంబంధిం చి సుభాష్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సమతాకృష్ణ, మేనేజర్ అలీ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

జూలపల్లి, డిసెంబర్ 29 : కాచాపూర్, చీమలపేటలో సభలు ఏర్పాటు చేశారు. కాచాపూర్‌లో డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్ సందర్శించారు. జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారి రంగారెడ్డి దరఖాస్తులు పరిశీలించారు. చీమలపేటలో 333, కాచాపూర్‌లో 844 మంది దరఖాస్తు చేసుకున్నారు. నోడల్ ఆఫీసర్లు డీఈవో మాధవి, ఎంపీడీవో వేణుగోపాల్ రావు, తహసీల్దార్ బషీరొద్దీన్ పర్యవేక్షించారు. సర్పంచులు ఎల్ల య్య, పద్మ, ఎంపీటీసీ శ్రీనివాస్, డీటీ అబూబాకర్, ఎంపీవో కిరణ్, ఏవో ప్రత్యూష, ఏఈలు అశోక్, సుమలత, సువిశాల, ఏపీవో సదానందం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 29 : దేవునిపల్లి, రాఘవాపూర్, కొత్తపల్లి, మూలసాలలో దరఖాస్తులను స్వీకరించారు. కొత్తపల్లిలో జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ సందర్శించారు. శిబిరాల్లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మధుసూదన శర్మ, ఎంపీడీవో రాజు, ఎంపీవో సుదర్శన్ ఉన్నారు.

కమాన్‌పూర్, డిసెంబర్ 29 : పేరపల్లి, గొల్లపల్లిలో సభలను మంథని ఆర్డీవో హనుమ నాయక్, పెద్దపల్లి డీసీపీ చేతన సందర్శించారు. పేరపల్లిలో ప్రజల నుంచి ఆర్డీవో దరఖాస్తులను స్వీకరించారు. గొల్లపల్లిలో పెద్దపల్లి డీసీపీ చేతన ఏర్పాట్లను పరిశీలించారు. పేరపల్లిలో 319, గొల్లపల్లిలో 205 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో విజయ్‌కుమార్, తహసీల్దార్ మోహన్‌రెడ్డి తెలిపారు. సర్పంచులు అన్నపూర్ణ, అనిత, డీటీ కోటేశ్వరరావు, ఎస్ఐ రాములు పాల్గొన్నారు. గోపరపల్లిలో మండల ప్రత్యేకాధికారి జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. గుండ్లపల్లి, గూడెం గ్రామాల్లో గ్రామ సభలు జరిగాయి. జడ్పీటీసీ రాములు, విండో మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచులు తిరుపతిరెడ్డి, ఎల్లస్వామి, మల్లారెడ్డి, తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో అబ్దుల్ వాజిద్, రాజేందర్ పాల్గొన్నారు.

రామగిరి, డిసెంబర్ 29 : నాగెపల్లిలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్ ఓదెలు, ఎంపీటీసీ తీగల లక్ష్మి, ఎంపీడీవో రమేశ్, ఎస్ఐ పాల్గొన్నారు.

కోల్‌సిటీ , డిసెంబర్ 29 : రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 11వేల దరఖాస్తులు వచ్చాయి. గురువారం 6990, శుక్రవారం 4వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. 9, 10, 11, 12, 13, 14,15, 16వ డివిజన్లలో వార్డు సభలు నిర్వహించారు. మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ నాగేశ్వర్ పాల్గొన్నారు. డివిజన్లలో ముందస్తు సమాచారం లేకపోవడంతో కొన్ని ప్రాంతాల నుంచి లబ్ధిదారులు నేరుగా కార్పొరేషన్ ఆఫీసుకు చేరుకొని దరఖాస్తులను సమర్పించారు. శనివారం 17, 18, 19, 20, 21, 22, 23, 24 డివిజన్లలో వార్డు సభలు నిర్వహిస్తారు.

పాలకుర్తి, డిసెంబర్ 29: బసంత్‌నగర్, భామ్లనాయక్‌తండా, జయ్యారం, పుట్నూర్ గ్రామా ల్లో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో లలిత గ్రామసభలను ప్రారంభించారు. ఇక్కడఎంపీవో షబ్బీర్, సర్పంచ్ వే